| News Date | 17-07-2018 |
| --- | --- |
| Publication | Eenadu |
| Media Type | Daily Newspaper |
| Publication Type | Telugu Daily Newspaper |
| Page No. | 22 |
| Language | Telugu |
| Edition | Hyderabad |

# ఛాంప్ మేఘనారెడ్డి

జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

**ఈనాడు డిజిటల్, హైదరాబాద్:** పీఎన్‌బీ మెట్‌లైఫ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో మేఘనారెడ్డి సత్తాచాటింది. అండర్-15 బాలికల సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచింది. సోమవారం ఫైనల్లో టాప్‌సీడ్ మేఘనారెడ్డి (గోపీచంద్ అకాడమీ) 15-8, 15-10 తేడాతో మీనల్ రౌటేలా (సాల్వాన్ పబ్లిక్ పాఠశాల)పై విజయం సాధించింది. బాలుర విభాగంలో వంశీకృష్ణ ఛాంపియన్‌గా నిలిచాడు. ఫైనల్లో మూడో సీడ్ వంశీ (కయాన్స్ బ్యాడ్మింటన్ అకాడమీ) 15-11, 15-11తో అక్షత్ రెడ్డి (ఏఎస్ఆర్ బ్యాడ్మింటన్ అకాడమీ)పై గెలుపొందాడు. మిగతా విభాగాల ఫైనల్లో.. **బాలురు: అండర్-9:** యోగేశ్వరణ్ (ఎన్‌వీబీపీ స్మాష్ బౌన్స్) 15-7, 15-12తో కృష్ణ (గంగూలీ ప్రసాద్ బ్యాడ్మింటన్ అకాడమీ)పై; **అండర్-11:** ఎండీ కరామత్ (బీబీబీఏ) 7-15, 15-7, 15-5తో సాయి ప్రవీణ్ (ఆర్వీ స్పోర్ట్స్ అకాడమీ)పై; **అండర్-13:** షేక్ నుమైర్ (బీబీబీఏ) 15-13, 14-15, 15-13తో ప్రణవ్ రామ్ (విద్యాంజలి ఉన్నత పాఠశాల)పై నెగ్గి టైటిళ్లు సొంతం చేసుకున్నారు. **బాలికలు: అండర్-9:** హాసన శ్రీ (జేబీఎస్ అకాడమీ) 15-12, 15-10తో అఫ్రా షేక్ (శ్రీచైతన్య)పై; **అండర్-11:** దీప్షిక (జేఎస్‌కే బ్యాడ్మింటన్ అకాడమీ) 15-10, 15-11తో విశ్వమన్యపై; **అండర్-13:** శ్రేష్ఠరెడ్డి (కయాన్స్ బ్యాడ్మింటన్ అకాడమీ) 15-11, 15-14తో శిరీన్ (శ్రీకృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ)పై గెలిచి విజేతలుగా నిలిచారు.



ట్రోఫీలతో వివిధ విభాగాల విజేతలు